క్లుప్తంగా

'స్పందన' అర్జీలకు సత్వర పరిష్కారం



స్పందనలో అర్జీ పరిశీలిస్తున్న కమిషనర్ దినేష్‌కుమార్

రాజమహేంద్రవరం సిటీ: స్పందన, జగనన్న సురక్ష కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపుతున్నట్లు కమిషనర్ దినేష్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన స్పందనకు మొత్తం 28 అర్జీలు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తమకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని పారిశుధ్య కార్మికులు ఎం.నాగు, ఎం.సోమాలమ్మలు తెలపడంతో దినేష్‌కుమార్ వెంటనే స్పందించారు. ప్రతి నెలా జీతాలు అందించే విధంగా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కమిషనర్ పీఎం సత్యవేణి, సిటీ ప్లానర్ వైబీఆర్ చంద్రబోస్, ఇరిగేషన్ సూపరింటెండెంట్ జి.పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు.

దేశభక్తి చాటేలా..

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): ఆజాద్ దీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 42వ బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ హెడ్ క్వార్టర్స్ సిబ్బంది ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ సోమవారం నిర్వహించారు. స్థానిక లాలాచెరువు హెడ్ క్వార్టర్స్ నుంచి ఏవీ అప్పారావు రోడ్డు, రామాలయం సెంటర్, దేవీచౌక్ మీదుగా పుష్కర ఘాట్ వరకూ ర్యాలీ సాగింది. నగరంలో ప్రతి ఇళ్లు, దుకాణంపై జాతీయ జెండా ఎగురవేసే విధంగా జాతీయ జెండాలను పంపిణీ చేశారు. 42వ బెటాలియన్ కమాండెంట్ ధర్మప్రకాశ్, జి.సెంథిల్, బి.రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

కడియం: స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పిస్తూ మండల బీజేపీ నాయకుడు నాగులపల్లి వీరబాబు ఆధ్వర్యంలో కడియం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, రాజేష్, రామకృష్ణ, కుమార్‌స్వామి పాల్గొన్నారు.



ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎల్‌ఐసీ సీనియర్ డివిజనల్ మేనేజర్ ప్రసాదరావు

దేశ సమైక్యతకు పాటుపడాలి

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): కుల, మత వివక్ష లేకుండా దేశ సమైక్యతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఎల్‌ఐసీ రాజమహేంద్రవరం డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ బి.ప్రసాదరావు పిలుపునిచ్చారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం, ఎల్‌ఐసీ కేంద్ర కార్యాలయం ఆదేశాల మేరకు దేశ విభజన సంస్మరణ దినోత్సవాన్ని స్థానిక మెయిన్‌రోడ్‌లోని ఎల్‌ఐసీ మెయిన్ బ్రాంచ్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ విభజన నాటి చిత్రాల ఎగ్జిబిషన్‌ను ఎస్‌డీఎం ప్రసాదరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అప్పట్లో బ్రిటీష్ ప్రభుత్వం వల్ల జరిగిన అన్యాయాలను ప్రస్తావించారు. జాతి, మత, కుల వివక్ష లేకుండా ప్రజలందరికీ బీమా రక్షణను భారతీయ జీవిత బీమా సంస్థ అందిస్తుందన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ బీవీ కళ్యాణ్, మెయిన్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్ఎస్ఎస్ శర్మ, ఉద్యోగులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది.



హర్ ఘర్ తిరంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ సిబ్బంది

క్రీడాకారుల ప్రతిభ

ప్రకాశం నగర్: ఏపీ స్టేట్ బెంచ్ ప్రెస్ చాంపియన్ షిప్ 2023 పోటీలు పవర్ జిమ్ ఆధ్వర్యంలో ఇటీవల విశాఖపట్నంలో జరిగాయి. ఇందులో నగరానికి చెందిన పలువురు పతకాలు సాధించారు. 74 కిలోల విభాగంలో గుత్తుల రాంబాబు, సబ్ జూనియర్స్ 74 కిలోల విభాగంలో గుత్తుల చంద్ర వరుణ్‌కుమార్, 66 కిలోల విభాగంలో గుత్తుల శ్యామ్‌తేజ, 66 కిలోల విభాగంలో ఎం.మోహన్‌కృష్ణ , 120 కిలోల విభాగంలో వై.ప్రమోద్ బంగారు పతకాలు సాధించారు. 53 కిలోల విభాగంలో జె.కార్తీక్ వెండి పతకాన్ని సాధించారు. రైల్వేలో ఉద్యోగం చేస్తూ శిక్షణ ఇస్తున్న గుత్తుల రాంబాబును పలువురు అభినందించారు.

రుణం మంజూరు పేరిట మోసం

కడియం: ధని యాప్ ద్వారా తాను మోసపోయినట్లు గ్రామానికి చెందిన జి.సతీష్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. ఒక వ్యక్తి ఫోన్ చేసి ధని యాప్ ద్వారా రూ.లక్ష రుణం మంజూరైందని, ఆధార్, పాన్ తదితర వివరాలను పంపించాలని సతీష్‌కుమార్‌ను కోరాడు. కొంత డబ్బులు అడగడంతో సతీష్‌కుమార్ రూ. 22,839 దశల వారీగా బ్యాంకు అక్కౌంట్‌కు పంపించాడు. తరువాత అవతలి వ్యక్తి స్పందించడం మానేశాడు. మోసపోయానని గ్రహించి సతీష్ సోమవారం పోలీసులను ఆశ్రయించాడు.

ఎరువుల నాణ్యతకు పరీక్షలు

రాజమహేంద్రవరం రూరల్: జిల్లాలో సమీకృత వ్యవసాయ ప్రయోగశాలల ద్వారా ఎరువులు, పురుగు మందుల నాణ్యతను పరీక్షించనున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎస్.మాధవరావు తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని 30 మంది వ్యవసాయాధికారులు, విస్తరణ అధికారులకు ఏడు రోజులుగా నిర్వహించిన శిక్షణ శిబిరం సోమవారంతో ముగిసింది. ముగింపు సభలో మాధవరావు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించేందుకు ప్రయోగశాలల ఫలితాలు దోహదపడతాయన్నారు.

బీజేపీ నేతల వినతి

రాజమహేంద్రవరం రూరల్: ఎన్నికల విధుల్లో బీఎల్‌వోలుగా శాశ్వత ఉద్యోగులను నియమించాలని రూరల్ తహసీల్దార్ పైడి చిన్నారావుకు సోమవారం బీజేపీ నేతలు వినతిపత్రం అందజేశారు. బీజేపీ జిల్లా కార్యదర్శి తనుబుద్ది సూర్య భాస్కరరావు, రూరల్ అసెంబ్లీ కోకన్వీనర్ యానాపు యేసు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్‌వీబీఎస్ ఆచారి మాట్లాడుతూ కాతేరు, హుకుంపేట, ధవళేశ్వరం తదితర గ్రామాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించడం వల్ల ఓటర్ జాబితాలో అవకతవకలు జరిగే అవకాశం ఉందన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

రాజమహేంద్రవరం సిటీ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీగౌతమీ జీవకారుణ్య సంఘం చైర్మన్, మాజీ కార్పొరేటర్ బర్రే కొండబాబు ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ ప్రదాత, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, మాజీ కార్పొరేటర్ గూడూరి రాధిక, నాయకులు, నగరపాలక సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న వైఎస్సార్ సీపీ సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

ఆకట్టుకుంటున్న వస్త్ర ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ: స్థానిక జవహర్ లాల్ నెహ్రూ జేకే గార్డెన్‌లో ఏర్పాటు చేసిన వసుధ ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ప్రదర్శన, విక్రయాలు మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయని నిర్వాహకులు ప్రవీణ్ కుమార్, సీతాకాంత్ తెలిపారు. గృహిణులు, మహిళలు, విద్యార్థినులకు ఉపయోగపడేలా దేశం నలుమూలల నుంచి ప్రఖ్యాతి గాంచిన సుమారు 50కు పైగా డిజైనర్స్ రూపొందించిన వస్త్రాలను ప్రదర్శనలో ఉంచామన్నారు. ముంబయి, ఢిల్లీ, అహ్మదాబాద్, జైపూర్, కోల్‌కతా, మధ్యప్రదేశ్, చెన్నై, హైదరాబాద్ నగరాల నుంచి ప్రముఖ డిజైనర్లను తీసుకొచ్చి నగర ప్రజలకు లేటెస్ట్ డిజైనర్ వస్త్రాలను పరిచయం చేసినట్లు తెలిపారు. ఈ ప్రదర్శన 16వ తేదీ రాత్రి 9 గంటల వరకూ ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



ప్రదర్శనలో స్టాల్స్ తిలకిస్తున్న మహిళలు

వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్‌కు పరామర్శ



గాయత్రి తండ్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు, ఎంపీ భరత్‌రామ్

రాజమహేంద్రవరం రూరల్: పితృ వియోగంతో బాధపడుతున్న వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ సైదు గాయత్రిని, ఆమె సోదరుడు మోరు సంతోష్‌ను సోమవారం రాత్రి రాష్ట్ర పశు సంవర్ధక శాఖామంత్రి సీదిరి అప్పలరాజు, రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ పరామర్శించారు. రాజమహేంద్రవరం పోలీసు క్వార్టర్స్ వెనుక శ్రీరాంపురం రోడ్డు సంతోష్‌నగర్‌లో గాయత్రి సోదరుని ఇంటికి వెళ్లి వారిని మంత్రి, ఎంపీ పరామర్శించారు. తొలుత గాయత్రి తండ్రి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'వలంటీర్ల వ్యవస్థ అవసరం లేదు'

రాజమహేంద్రవరం సిటీ: గ్రామ సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ అవసరం లేదని మాజీ ఎంపీ హర్షకుమార్ అన్నారు. వలంటీర్ల వ్యవస్థతో నష్టమే తప్ప లాభం లేదనే విషయం పలు సందర్భాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. సోమవారం నగరంలో ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు.

కలెక్టర్‌ను కలసిన వెస్లీ

ప్రకాశం నగర్: ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కె.జాన్‌వెస్లీ సోమవారం కలెక్టర్ కె.మాధవీలతను స్థానిక కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెస్లీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ మేరకు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

వెలుగులు.. జిలుగులు



కాంతులీనుతున్న నగరపాలక సంస్థ కార్యాలయం

రాజమహేంద్రవరం సిటీ: స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం రంగు రంగుల విద్యుత్ కాంతులతో వెలుగులీనింది. కార్యాలయంతో పాటు ఆవరణలోని చెట్లు, లాన్, విజిటర్స్ వెయిటింగ్ హాల్స్ ఇలా ఒక టేమిటి అన్ని ప్రాంతాలను మిరుమిట్లు గొలిపేలా తీర్చిదిద్దారు.

మోహనరంగా విగ్రహానికి క్షీరాభిషేకం

ధవళేశ్వరం: స్థానిక గరల్స్ హైస్కూల్ సెంటర్‌లో దివంగత నేత వంగవీటి మోహనరంగా విగ్రహానికి రాధారంగ మిత్రమండలి ఆధ్వర్యంలో సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఏలూరు జిల్లా సానా రుద్రవరంలో మోహనరంగా విగ్రహం ధ్వంసం చేయడం దారుణమని మిత్రమండలి సభ్యులు తోరాటి ప్రభాకరరావు, శ్రీరంగం బాలరాజు, ముద్దాల అను, ఆళ్ల ఆనంద రావు అన్నారు. కార్యక్రమంలో ముత్యాల పోసికుమార్, మెండా చిన్నబాబు, యడ్ల వెంకటేష్, యడ్ల మహేష్, అడపా శ్రీను, పందెళ్ల భానుప్రసాద్, మాగాపు నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తికి ఏడాది జైలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): నిబంధనలకు విరుద్ధంగా మందుల దుకాణంలో ఫిజిషియన్ శాంపిల్స్ విక్రయిస్తున్న ఎమ్‌వీఎన్ చింతారావుకు ఏడాది జైలు, రూ.60 వేల జరిమానా విధిస్తూ ఫస్ట్ అడిషనల్ జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పీఆర్ రాజీవ్ సోమవారం తీర్పునిచ్చారు. 2017లో నామవరంలోని వెంకటేశ్వర మెడికల్ అండ్ ఫ్యాన్సీ నిర్వహిస్తున్న చింతారావు ఫిజిషియన్ శాంపిల్స్ మందులు అమ్ముతున్నాడని ఔషధ నియంత్రణ అధికారులు గుర్తించారు. నిజ నిర్ధారణ కావడంతో న్యాయమూర్తి పైవిధంగా తీర్పు ఇచ్చారు.

నిందితుడిపై చర్యలకు డిమాండ్

సీటీఆర్ఐ: తమ సామాజిక వర్గానికి చెందిన కందికొండ రమేష్‌ను కులం పేరుతో దూషించడమే కాకుండా హత్య చేసేందుకు ప్రయత్నిస్తున్న అతిరాజ నారాయణపై చర్యలు తీసుకోవాలని నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్‌తో పాటు సంఘ సభ్యులు మాట్లాడారు. దీనిపై 10న అన్ని ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినా అతడిపై చర్యలు తీసుకోలేదని అన్నారు. అనంతరం కలెక్టర్ మాధవీలతకు వినతి పత్రం అందించారు. నాయీబ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మల్కాపురం కనకరావు, దాస్యం ప్రసాద్, అందనాపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రూ.10.08 లక్షలకు టోకరా

రాజమహేంద్రవరం రూరల్: ఇంటి వద్దే ఉద్యోగమంటూ నమ్మించి రూ.10.08 లక్షలు కాజేశారని పిడింగొయ్యి పంచాయతీ పరిధి ఆదిత్యనగర్ క్షత్రియ ఎన్‌క్లేవ్‌కు చెందిన గంద్రెడ్డి వెంకట శివసంతోష్ సోమవారం బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గంద్రెడ్డి వెంకట శివసంతోష్‌కు గతనెల 17న లక్ష్మి అనే మహిళ నుంచి టెలిగ్రామ్ యాప్‌కు లింక్ వచ్చింది. ఇంటి వద్ద ఉండే పనిచేస్తే నగదు వస్తుందని నమ్మించారు. కొంత పనిచేసినందుకు రూ.వెయ్యి జమ చేశారు. రూ.10 వేల చొప్పున డిపాజిట్ చేస్తే ఇంకా నగదు వస్తుందని చెప్పడంతో సంతోష్ రూ.21 వేలు జమ చేశాడు. దీంతో అతనికి రూ.57 వేల నగదు జమచేశారు. ఆ తరువాత ఇంకా ఎక్కువ మొత్తంలో డిపాజిట్ చేస్తే మంచిగా సొమ్ములు వస్తాయని నమ్మించడంతో రూ.10.08 లక్షల వరకూ అతను జమ చేశాడు. ఇంకా రూ.10 లక్షలు జమచేస్తే రూ.57 లక్షల వరకూ వస్తుందని నమ్మబలికారు. దీంతో సంతోష్‌కు అనుమానం రావడంతో బొమ్మూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గ్రామ పంచాయితీ కార్యాలయము-రావులపాలెం

ఆ.కెం.నెం.56/2022-ఎ1 తేది.14.08.2023.

బహిరంగ వేలం ప్రకటన

డా బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం రావులపాలెం గ్రామ పంచాయితీకి చెందిన షాపింగ్ కాంప్లెక్స్‌లలోని ఈ దిగువ ఉదహరించిన షాపులను 3 సంవత్సరములు కాలమునకు అనగా ది.01.08.2023 నుండి ది.31.07.2026 వరకు లీజుకు ఇచ్చుటకు ది.23.08.2023వ తేదీ బుధవారం ఉదయం 10.00 గం.ల నుండి రావులపాలెం గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును కావున సదరు షాపులు కొరకు ఆసక్తి గల వారు నోటిఫికేషన్‌లోని షరతులకు లోబడి బహిరంగ వేలమునందు పాల్గొనవచ్చునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

క్ర. నెం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	లీజు కాలపరిమితి షాపు ఒక్కింటికి	సాల్వెన్సీ వివరం షాపు ఒక్కింటికి	ధరావత్తు షాపు ఒక్కింటికి
1.	మహాత్మా గాంధీ మెగా షాపింగ్ కాంప్లెక్స్ పైభాగం & క్రింది భాగంలోని షాపులు (18)	3 సంవత్సరాలు (ది. 01.08.2023 నుండి ది.31.07.2026)	రూ.3,00,000/-	రూ.50,000/-
2.	పాత షాపింగ్ కాంప్లెక్స్ పైభాగం & క్రింది భాగంలోని షాపులు (40)	3 సంవత్సరాలు (ది. 01.08.2023 నుండి ది.31.07.2026)	రూ.3,00,000/-	రూ.50,000/-
3.	డైలీ మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని షాపులు (21)	3 సంవత్సరాలు (ది. 01.08.2023 నుండి ది.31.07.2026)	రూ.3,00,000/-	రూ.50,000/-

షరతులు: (1) వేలం షరతులకు మిగిలిన వివరములను పంచాయతీ కార్యాలయం పని వేళల యందు తెలుసుకొనవచ్చును. (2) గ్రామ పంచాయితీకి ఏవిధమైన బకాయి ఉన్న వారు పాట నందు పాల్గొనుటకు అనర్హులు. (3) ఏ కారణం చేతనైనా వేలం పాటను ఖాయపర్చుటకు గాని, రద్దు పర్చుటకు గాని లేక వాయిదావేయుటకుగాని పంచాయితీ కార్యదర్శి వార్కి పూర్తి అధికారము కలదు. (4) సదరు వేలం పాటలు ఓపెన్ ఆక్షన్ పద్ధతిన మరియు సీల్డ్ టెండర్లు ద్వారా తీసుకొనబడి నిర్వహించబడును. (5) రూ.5000/- డి.డి.(డిమాండు డ్రాఫ్ట్) తిరిగివెల్లించబడనిది షాపుఒక్కింటికి పంచాయితీ సెక్రటరీ, రావులపాలెం వారి పేరున డి.డి. తీసి బహిరంగ వేలము పాటలో పాల్గొనవలెను. (6) యస్.సి, ఎస్.టి, ఇతర బలహీన వర్గముల వారికి జి.ఓ.ఎం.ఎస్.నెం.75, పంచాయితీరాజ్, తేది.28.02.1986 ప్రకారం షాపులు రేటాయించబడును. (7) షెడ్యూల్ కులముల వారి కొరకు రేటాయించబడిన షాపులకు తహసీల్దార్ వారి నుండి పొందిన కుల ధృవీకరణ పాట సమయానికి సమర్పించవలెను.

సం/- శ్రీమతి తాడేపల్లి నాగమణి, సర్పంచ్, గ్రామ పంచాయితీ, రావులపాలెం.
సం/- శ్రీ గొలుగూరి మునిరెడ్డి, ఉప సర్పంచ్, గ్రామ పంచాయితీ, రావులపాలెం.
సం/- శ్రీ ఎల్.దుర్గాప్రసాద్, పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీ, రావులపాలెం.

बैंक ऑफ़ इंडिया Bank of India BOI

పశివేదల బ్రాంచి, డోర్ నెం.5-58, మెయిన్ రోడ్డు, పశివేదల గ్రామం. కొవ్వూరు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534342. ఫోన్:08813-231543 / 231159 ఇ-మెయిల్ : passivedala.visakhapatnam@bankofindia.co.in

సెక్యూరిటైజేషన్ చట్టం నెం. 54/2002 ప్రకారం ఇ-వేలం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8 (6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

[illegible] M/s MSTC, ఇ-వేలం పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in [illegible] M/s. MSTC, [illegible] ల్యాండ్ లైన్ నెం.033-40645207, ఫోన్ : 09811146516 [illegible] తేది. 30.08.2023 సా॥ 5.00 గం॥లలోపు అందేటట్లు పంపవలెను.

ఇ-వేలం తేది & సమయం:31.08.2023, ఉ॥ 11.00 గం॥లనుండి సా॥ 05.00 గం॥ల వరకు (ప్రతి 3 ని॥ల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ఆన్‌లైన్ బిడ్స్‌ను సమర్పించుటకు ఆఖరి తేది.30.08.2023 సా॥ 5.00 గం. లోపు

[illegible] బకాయి మొత్తం : [illegible] రూ.76,99,203.50 [illegible] + 30.09.2021, 31.12.2021 మరియు 31.01.2022 [illegible]

రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడిన నోటీసు తేది. 22.02.2022 [illegible]

స్వాధీనత నోటీసు తేది : 06.05.2022

స్థిరాస్తుల వివరములు

ఆస్తి-1 : [illegible]

రిజర్వు ధర:రూ.19,33,000/- ధరావత్తు:రూ.1,93,300/- బిడ్ పెంపుదల:10,000/-

ఆస్తి-2 : [illegible]

రిజర్వు ధర:రూ.29,61,000/- ధరావత్తు:రూ.2,96,100/- బిడ్ పెంపుదల:10,000/-

ఆస్తి-3 : [illegible]

రిజర్వు ధర:రూ.14,38,000/- ధరావత్తు:రూ.1,43,800/- బిడ్ పెంపుదల:10,000/-

[illegible] https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp లేదా https://ibapi.in [illegible] బ్యాంక్ ఆఫ్ ఇండియా, పశివేదల బ్రాంచి, ఫోన్ : 08813-231543 / 231159 [illegible]

తేది : 14.08.2023, ప్రదేశం : పశివేదల సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సీఎం జగన్‌తో గ్రామాల అభివృద్ధి

- రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- బుర్రిలంకలో సచివాలయం, ఆర్బీకే ప్రారంభం



బుర్రిలంకలో భవనాలను ప్రారంభిస్తున్న కోఆర్డినేటర్ నాగేశ్వర్, డీసీసీబీ చైర్మన్ వీర్రాజు

కడియం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో గ్రామాల అభివృద్ధి సాధ్యమైందని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. బుర్రిలంకలో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఆయన డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజుతో కలసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో సైతం ప్రభుత్వ సేవలను వెనువెంటనే ప్రజలకు అందించే విధంగా సచివాలయ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. రైతులకు అవసరమైన సమగ్ర సేవలను రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. ఇటువంటి పాలనా సంస్కరణల ద్వారా ప్రభుత్వ పాలనను ప్రజల ముగింటకు తీసుకు వచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ల ద్వారా ప్రజలకు అవసరమైన అన్నిరకాల సేవలను అందిస్తున్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షుడు యాదల సతీష్‌చంద్రస్టాలిన్, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ దొంతంశెట్టి వీరభద్రయ్య, కడియపులంక ఇన్‌చార్జి సర్పంచ్ పాటంశెట్టి రాంజీ, సొసైటీ అధ్యక్షుడు తిరుమలశెట్టి శ్రీను, నాయకులు ఊటుకూరి శైలజ, కొత్తపల్లి వెంకటేశ్వరరావు, సాపిరెడ్డి కామేష్, అన్నందేవుల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

ఎరువుల సీజ్

కడియం: మండలంలోని మాధవరాయుడుపాలెంలో విజిలెన్స్ అధికారులు సోమవాం తనిఖీలు చేపట్టారు. శ్రీ వెంకట మారుతి ఆగ్రో ఏజెన్సీస్ షాపులో తనిఖీలు చేయగా స్టాక్ రిజిస్టర్ నిర్వహించకపోవడం, రైతులకు బిల్లులు ఇవ్వకపోవడం, లైసెన్స్ ప్రదర్శించకపోవడం, స్టాక్‌బోర్డు అప్‌డేట్ చేయకపోవడాన్ని అధికారులు గుర్తించారు. దీంతో షాపులోని రూ.1,86,360ల విలువైన 6.8 మెట్రిక్ టన్నుల ఎరువులను వ్యవసాయాధికారి భార్గవ్ సీజ్ చేశారు. వ్యవసాయ, పోలీసు, తూనికలు కొలతల శాఖ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

ర్యాగింగ్ నిరోధానికి చర్యలు

రాజమహేంద్రవరం రూరల్: కాతేరులోని వ్యవసాయ కళాశాలలో సోమవారం జాతీయ ర్యాగింగ్ నిరోధక వారోత్సవాలు నిర్వహించారు. వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ శ్యామ్‌రాజ్‌నాయక్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు విద్యాలయాల్లో ర్యాగింగ్ నిరోధించడానికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ పలు అంశాలను వివరించారు.

బీజేపీ కాగడాల ప్రదర్శన

రాజమహేంద్రవరం సిటీ: త్యాగధనులను స్మరిస్తూ బీజేపీ యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు కందుకూరి మనోజ్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం కాగడాల ప్రదర్శన నిర్వహించారు. కోటగుమ్మం సెంటర్ నుంచి మెయిన్ రోడ్ వరకూ కాగడలతో ర్యాలీ చేశారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

కంబాలచెరువు: ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని ఈఎస్ఐ ఆర్ఎంఓ డాక్టర్ సరళ అన్నారు. స్థానిక ఈఎస్ఐ ఆసుపత్రిలో ఎన్జీవో 21వ మహాసభ గోడపత్రికను సోమవారం ఆవిష్కరించారు. ఈ నెల 21, 22 తేదీల్లో విజయవాడలో జరిగే మహాసభలకు నగరం నుంచి వేలాదిగా తరలిరావాలని నగర కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ అన్నారు.